www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 22, జూలై 2024 పేజీలు: 04



# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



## పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డి..

పాలకుర్తి, (నేటి ఫోకస్ ప్రతినిధి) సైదులు)-జులై 21:

శ్రీ చండీ పరమేశ్వరి పీఠంలో పీఠాధిపతి డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి గారి దివ్య సౌజన్యంలో ఉన్న దీక్షతో శ్రీ వారాను ఉత్సవాలు ఆషాడశుద్ధ పాడ్యమి అనగా 6 -7 -2024 ను ఉత్సవాలు పౌర్ణమి వరకు అంటే మొత్తం పక్షం రోజులు పరిపూర్ణంగా వారాహి ఉత్సవాలు శాఖంబరి అలంకారము నిత్యం వారాహి అమ్మవారికి అభిషేకం అర్చన మహా విద్యా యాగము వారాహి మూలమంత్ర హెూ మాలతో సహితం గా నిర్వహించి నేడు గురు పౌర్ణమి సందర్భంగా వ్యాసభగవానుల వారికి అదేవిధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు తో శ్రీ వారాహి ఉత్సవాల మిగతా 2లో..



# ఫోన్ కాల్‌కు స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

- ఇందిరా కాలనీలో తీరిన సమస్య
- ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

ముసురు వర్షాలకు ఎగువ నుంచి కాలనీలోకి వస్తున్న వర్షపు నీటిని సుదూర ప్రాంతానికి మళ్ళించి సమస్యకు పరిష్కారం చూపాలని ఓ మహిళ నేరుగా ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఫోన్ చేసి ఫిర్యాదు చేసింది. దీంతో ఆయన మిగతా 2లో..



# శ్రీ బంగారం మైసమ్మ తల్లి బోనాల మహోత్సవం



- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్..

ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్)-జూలై 21:

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని హట్కర్ పేట శ్రీ బంగారు మైసమ్మ బోనాల ఊరేగింపు కార్యక్రమము హట్కరిపేట పద్మశాలి సేవా సమాజ్ మిగతా 2లో..

# వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా యాసిఫ్



2లో



## ఫోన్ కాల్‌కు స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లతో పాటు కాంగ్రెస్ నాయకులతో కలిసి సమస్యకు పరిష్కారం చూపారు. వనపర్తి పట్టణంలోని ఇందిరా కాలనీకి ఎగువన ఎర్ర గట్టు కుంట ఉండడంతో అది నిండి దిగువన ఉన్న ఇందిరా కాలనీలోకి వరద నీరు వచ్చి ఇండ్లలోకి నీరు చేరుతుండడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా ఓ మహిళ ఏకంగా ఎమ్మెల్యేకు ఫోన్ చేసి సమస్యను వివరించింది. ఆయన జెసిబి ని పంపించి వెంటనే కాల్వ తీయించి జనావాసాలకు దూరంగా వరద నీటిని మళ్లించడంతో సమస్యకు పరిష్కారం దొరికి కాలనీవాసులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, బొంబాయి మన్యంకొండ పాల్గొన్నారు.

## రైతులకు అండగా సీఎం రేవంత్

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ జులై 21:

తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారని కాంగ్రెస్ యువ నాయకుడు వి.నాగులు నాయక్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల లోపు రుణాలు మాఫీ చేస్తూ నిజమైన రైతు బాంధవుడు అని నిరూపించుకున్నాడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఇది రైతు ప్రభుత్వమని రైతులకు అన్ని విధాలుగా అండగా నిలబడి రైతులను రాజులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ, ఆర్థిక భారమైనప్పటికీ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నదని చెప్పారు. రుణమాఫీ అసాధ్యమని హేళన చేసిన ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులకు ఇది చెంపపెట్టు అని అన్నారు. రైతుల పట్ల ప్రేమ, చేయాలనే సంకల్పం, పట్టుదలతో అసాధ్యాన్ని,సుసాధ్యం చేశాడని హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





(మొదటిపేజీ తరువాయి..)

ముగింపు వేడుకలలో భాగంగా లిపాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రెడ్డి చేత ప్రత్యేక పూజలు, హోమాలు చేయించి వారహోత్సవాల యాగ పూర్ణాహుతి నిర్వహించడం జరిగింది. అనంతరం లిశ్రీమతి ఝాన్సీ రెడ్డి చండీ పరమేశ్వరి పీఠాధిపతి డాక్టర్ అవసరాల ప్రసాద శర్మ సిద్ధాంతి గారిని శ్రీమతి సత్యవాణి గురు దంపతులను ఈ మధ్య వారికి జ్యోతిష్య అవార్డు ఢిల్లీలో వచ్చినందుకు గాను మరింత ఆనందంతో సత్కరించడం గురు దంపతుల ఆశీర్వచనం స్వీకరించి తీర్థప్రసాదాలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



## వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా యాసిఫ్

హైదారాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 21:

తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షునిగా ఎండీ యాసిఫ్ నియామకమయ్యారు. వెయిట్ లిఫ్టింగ్‌తో శారిరక దారుఢ్యం పెంపొందించుకో వడంతో పాటు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఏర్పడుతుం ది. ఆదివారం తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు శృతి ముకూరి నుంచి నియామాక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తు తనపై నమ్మకంతో అధ్యక్షునిగా నియమించడం సంతోషకరమని మరింత ఉత్సహంతో పని చేస్తానని తెలిపారు.



# శ్రీ బంగారం మైసమ్మ తల్లి బోనాల మహోత్సవం



(మొదటిపేజీ తరువాయి..)

అధ్యక్షులు అడ్డగట్ల మనోహర్ అధ్యక్షతన బంగారు మైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు అంగరంగ వైభవంగా ఈ యొక్క బోనాల ఉత్సవ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని బోనాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకములు, అలంకరణ, ఒడిబియ్యం, సమర్పించడం జరిగింది. తదుపరి బోనాల ఊరేగింపు కార్యక్రమము మొదలుకొని హట్కరిపేట ప్రజలు పద్మశాలి సంగం ఆడపడుచులు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బోనాల ఊరేగింపు ఆలయ ప్రాంగణం నుండి మొదలుకొని పట్టణ పురవీధుల గుండా గాంధీ చౌక్ నుండి కొనసాగి మళ్లీ ఆలయ వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో శివసత్తుల పూనకాలతో ఆలయ పూజారి నగేష్ పంతులు దండకాలతో కుల బాంధవుల నృత్యాలతో ఎంతో కన్నుల విందుగా కొనసాగింది తదుపరి అమ్మవారికి బోనాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమానికి అన్నదాన కార్యక్రమం కీర్తిశేషులు శ్రీ పొట్టవర్తిని నర్సింగరావు జ్ఞాపకార్థం వారి కుమారులు పొట్టవర్తిని బాలకృష్ణ రాజు, శ్రీనివాస్,వెంకటేశం,మురళి, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ పద్మశాలి సంఘం కుల పెద్దలు ప్రధాన కార్యదర్శి యెన్నం మల్లేశం,కోశాధికారి అంబటి విశ్వనాథం, కార్యనిర్వాహక కార్యదర్శి కోట రవీందర్,కార్యవర్గ సభ్యులు దుబ్బుడం సుదానందం,ఎల్ల బుచ్చిరాములు,ఎల్ల శేఖర్,వడిచర్ల శ్రీనివాస్, బోనకుర్తి మల్లేశం, గంజి వెంకటేశం, ఆటిపాముల కృష్ణ, ఆటిపాముల లక్ష్మణ్, భామిని రఘుపతి, దుబ్బుడం వెంకటేశం, గొంగ మహేందర్, హట్కరిపేట కుల బాంధవులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మార్కెట్ చైర్మన్ శ్రీనివాస గౌడ్‌కు ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస గౌడ్ కు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘన సన్మానం చేశారు. ఈ మేరకు ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిటి శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షులు బాల ముకుంద, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు, గద్వాల జిల్లా అధ్యక్షులు బి.రమేష్ లు ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీస్ డీపీ పెట్టి ఫోన్ చేసి డబ్బుల డిమాండ్ చేస్తారు జాగ్రత : ఎస్సై డి.వెంకట్ రెడ్డి

సిర్గాపూర్ జులై 21(ఫోకస్ న్యూస్ పాతినిధి :



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ...పోలీస్ డీపీ (ఫోటో) పెట్టుకున్న అపరిచితులు ఫోన్ చేసి మీకు సంబంధించిన వాళ్లు పట్టుబడ్డారని, లేదా వాళ్ల పేరు మీద ఇల్లీగల్ డ్రగ్స్ కొరియర్లు వచ్చాయని లేదా సీబీఐ వాళ్ళమని ఎస్పీ నీ మాట్లాడుతున్న అని వాళ్లు ఇంకేదో పెద్ద తప్పు పని చేశారని మీ వీడియో యూట్యూబ్ లో అప్లోడ్ చేస్తామని మిమ్మల్ని టెన్షన్లో పెట్టి బురిడీ కొట్టిస్తారు. అలాంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

స్థానిక శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి ఆదివారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఖిల్లా గణపురం మండలం సోలిపూర్ గ్రామానికి చెందిన జగత్ రెడ్డి పాము కాటుకు గురై వనపర్తి జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి వైద్యులతో మాట్లాడారు. అనంతరం కరెంట్ షాక్ కు గురై మృతి చెందిన పెద్దగూడెం మన్యం కుటుంబ సభ్యులను ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే పెద్దమందడి మండలం చీకరు చెట్టు తండా మాజీ సర్పంచ్ సక్రు నాయక్ మృతి



చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆయన తండాకు వెళ్లి కుటుంబీకులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ తర్వాత సోలిపురం గ్రామ పురోహితులు వెంకటేశ్వర్లు మృతి చెందారని గ్రామానికి చెందిన (సోలిపూర్ రవి)



రవీందర్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే గ్రామానికి వెళ్లి వెంకటేశ్వర్లు మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





**-సాయిబాబాను దర్శించుకున్న మార్కెట్ చైర్మన్ శ్రీనివాస గౌడ్**

**-శ్రీనివాస గౌడ్ ను ఘనంగా సన్మానించిన అశ్వద్ధామ రెడ్డి**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లాలో గురు పౌర్ణమి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు . జిల్లాలోని వనపర్తి శివారులో గల మెట్ పల్లి, పెద్దమందడి మండలంలోని జంగమయ్యపల్లి, కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు వంటి ప్రధాన సాయిబాబా ఆలయాల్లో భక్తుల కోసం ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారి ని దర్శించుకునేందుకు భక్తులు వేకువ జాము నుండే బారులు తీరి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పెద్దమందడి మండలంలోని బలిజపల్లి, జంగమయ్యపల్లి జంట గ్రామాల్లో ఆర్టీసీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, ఆలయ కమిటీ చైర్మన్ అశ్వద్ధామ రెడ్డి ప్రతిష్టించిన సాయిబాబా ఆలయంలో మహిళలు, కొన్ని జంటలు ప్రత్యేక హోమాలు, వ్రతాలు చేశారు. అనంతరం అశ్వద్ధామరెడ్డి పిలుపుమేరకు వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస గౌడ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి గజమాల వేసి దూద్ పేడలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం అశ్వద్ధామ రెడ్డి ఆయనకు స్వామి పాదాల దగ్గర ఉంచిన శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సాయిబాబా ఆశీస్సులతో మార్కెట్ చైర్మన్ పదవిని సంపూర్ణంగా నిర్వహించి రైతులకు మేలు జరిగేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్, నాయకులు యాపర్ల రాం రెడ్డి, మధుసూదన్ గౌడ్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా సీఎం రేవంత్ రెడ్డి

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జులై 21



తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వి. నాగులు నాయక్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల లోపు రుణాలు మాఫీ చేస్తూ నిజమైన రైతు బాంధవుడు అని నిరూపించుకున్నాడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఇది రైతు ప్రభుత్వమని రైతులకు అన్ని విధాలుగా అండగా నిలబడి రైతులను రాజులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ, ఆర్థిక భారమైనప్పటికీ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నదని చెప్పారు. రుణమాఫీ అసాధ్యమని హేళన చేసిన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఇది చెంపపెట్టు అని అన్నారు. రైతుల పట్ల ప్రేమ, చేయాలనే సంకల్పం, పట్టుదలతో అసాధ్యాన్ని,సుసాధ్యం చేసి చూపించాడని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని హర్షం వ్యక్తం చేశారు.

# మాడ్గులపల్లి మండల బీజేపీ కమిటీ సమావేశం

మాడుగులపల్లి / జూలై 21 (నేటి ఫోకస్ న్యూస్)

మాడుగులపల్లి మండల కేంద్రంలోని బీజేపీ మండల పార్టీ ఆఫీస్ నందు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మకంటి నర్సింహా ఆద్వార్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి మాడ్గులపల్లి మండల నూతన ఇంచార్జి శ్రీ రమణ ముదిరాజ్ విచ్చేసినారు. మొదటగా తను మండల కార్యవర్గ సభ్యులను పరిచయం చేసుకున్నారు. అనంతరం సభ్యులతో సమావేశానికి హాజరై పార్టీని బలోపేతం చేయాలని పిలిపునివచ్చారు. పార్టీని విస్తృత పర్చాలని త్వరలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని చెప్పుకొచ్చారు. అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బాగా కష్టపడాలన్నారు.



కష్టపడినవారికే తగిన ప్రాధాన్యత ఉంటుందని పనిచేయకుండా పదవులు ఆశించేవారికి ఎలాంటి అవకాశాలు దక్కవని చెప్పుకొచ్చారు. కాబట్టి అందరూ కష్టపడాలన్నారు. త్వరలో మరొక మీటింగ్ ఏర్పాటు చెయాలని కమిటీకి సూచించారు.

ఈ సమావేశంలో మాడ్గులపల్లి మండల ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ దారమళ్ళ నాగరాజు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సింహా, ఇందుగుల బూత్ అధ్యక్షులు బాల్నే కృష్ణారెడ్డి, మండల నాయకులు పల్నాటి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫోకస్ న్యూస్
సోమవారం 22, జూలై 2024

# గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

### హాజరైన ఈటెల రాజేందర్, మల్లారెడ్డి, జంపన్న ప్రతాప్, టిఎన్ శ్రీనివాస్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ 21:**

గురు పౌర్ణమి సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని సాయిబాబా మందిరాలు భక్తులతో కిటికీటలాడాయి. బోయిన్ పల్లి జయనగర్ లోని సాయిబాబా ఆలయంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్, బిజెపి నేతలు రామకృష్ణ, భానుక



మల్లికార్జున్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు టి.ఎన్ శ్రీనివాస్ లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరైన ముఖ్య అతిథులకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అర్చకులు తీర్థ ప్రసాదాలను అధేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సాయిబాబా



ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టింకు గౌడ్, దేవులపల్లి శ్రీనివాస్, బి.ఎన్ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ ఎలకంటి పూర్ణచందర్ గుప్తా, దేవాలయ కమిటీ సభ్యులు సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వచ్చే బోనాల వరకు మారెమ్మ తల్లి గుడి నిర్మించాలి



### సంతు సేవాలాల్ మహారాజు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

### గుడి నిర్మాణానికి కృషి చేస్తా: సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ ఆదం సంతోష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 21:**

ఆషాడ మాసం బోనాల జాతరలో భాగంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహేంద్ర హిల్స్ లో ఉన్న మారెమ్మ దేవాలయంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శ్రీరామ్ నాయక్ ఆధ్వర్యంలో బోనాల సమర్పించి, అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించుకున్నారు. రేపు కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ ఆదం సంతోష్, కార్పొరేటర్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం సంతోష్ సేవాలాల్ మహారాజు జయంతి వేడుకలు, లస్కర్ బోనాలతో పాటు మారెమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నందుకు వారిని అభినందించారు. సంతోష్ సేవాలాల్ మహారాజు కమిటీకి ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ... ముఖ్యంగా తమ కులస్తులకు స్థానికంగా దేవాలయం లేదని ఎండోమెంట్ విభాగానికి, రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేశామని ఇప్పుడు పూజలు జరుగుతున్న స్థానంలోనే వచ్చే ఏడాదిలోపు ప్రత్యేక దేవాలయాన్ని నిర్మించడానికి ప్రభుత్వంతోపాటు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురుపూర్ణిమ కూడా కావడంతో తమ గురువైన సేవాలాల్ ను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక పూజలు చేశామని తన కులదైవమైన మారెమ్మ, గురువైన సేవాలాల్ ను తలుచుకుంటూ ఈరోజు సంతోషంగా తమ కులస్తులంతా ఎంతో ఆనందంగా వేడుకలు జరుపుకున్నామని తెలిపారు. మహిళలు ఆనందంగా వేడుకల్లో తమ సాంప్రదాయ నృత్యాలు చేస్తూ సంతోషంగా గడిపారు. తమ పిల్లా పాపలతో బస్తీ వాసులు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషంగా చూడాలని తల్లి మారెమ్మ దీవెనలతో అందరూ చల్లగా ఉండాలని వారు కోరుకున్నారు. సంతు సేవాలాల్ విద్యార్థి నాయకుడు శ్రీకాంత్ నాయక్, కమిటీ సభ్యులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సదాశివపేట పట్టణం చాపలకేరి లోని శ్రీ మహంకాళి బోనాల మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**ఫోకస్ న్యూస్ ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 21**



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా శ్రీ మహంకాళీ మాతకు ఉదయాన్నే శ్రీమతి.శ్రీ.పులిమామిడి మమత, రాజు దంపతుల తరపున ప్రత్యేక అభిషేకము నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అమ్మవారికి నూతన వస్త్రాలను సమర్పించి, ఓడి బియ్యాన్ని సమర్పించారు. మహంకాళీ మాతకు ప్రతి సంవత్సరం మాదిగానే ఈ సంవత్సరం పులిమామిడి రాజు దంపతులు 2.5 తులాల (లక్ష తొంబై వేల విలువగల) బంగారు ఆభరణాన్ని అమ్మవారికి సమర్పించడం జరిగింది. తదుపరి బోనాల ఊరేగింపు కార్యక్రమం ఆలయ ప్రాంగణం నుండి దుర్గాభవాని మందిరం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు గారు హాజరైనారు. ఇట్టి కార్యక్రమంలో అమ్మవారి వేషధారణలు, చిన్నారుల నృత్యాలు ,పోత రాజుల విన్యాసాలు భక్తులను అలరించాయి. పులిమామిడి రాజు మాట్లాడుతూ సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖ సంతోషాలతో, చక్కని పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నల్ల సుధాకర్, చాపల హనుమంతు, మునిపల్లి సత్యనారాయణ, శంకర్, బంటు రవి, చాపల రవి, చిన్న, మనోహర్, రాజు, సాయి కిరణ్, అఖిల్, మనోజ్, వినోద్, మల్లేశం, మహేష్, ప్రవీణ్ మొదలగువారు పాల్గొన్నారు.

# సద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి పాదుక పూజ మహోత్సవము



**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆంజనేయ చారి జులై : 21**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో సద్గురు శ్రీ మద్విరాట్ పొతులూరి వీరబ్రహేంద్ర స్వామి వారి దేవాలయం లో సద్గురు పాదుకా పూజ మహోత్సవము అత్యంత వైభవము గా జరిగినది నూతనముగా తయారుచేయించిన గురు పాదుకలకు దేశములోని ప్రముఖ పుణ్య క్షేత్రములు మరియు పుణ్య నదులలో పూజాది కార్యక్రమములు నిర్వహించినారు బ్రహ్మం గారి మఠం లో మరియు ఈశ్వరమ్మ జివ సమాది వద్ద మరియు రవ్వల కొండ లో యగంటి లో పూజలు చేయించి గురు పూర్ణిమ నాడు గణపతి పూజ నిజగురు పాదుకలకు విశేషమైన పూజ ద్రవ్య ములతో అభిషేకం అష్టోత్తర అర్చన ధూప దిప నైవేద్యములు మహా మంగళ హారతి తదుపరి ద్వాదశ అక్షరి మూల మంత్రం యజ్ఞం అనంతరం తీర్థ ప్రసాద వినియోగం అశీర్వచనము మరియు సత్సంగము అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

పై కార్యక్రమములు అన్నియు స్థానిక విశ్వకర్మ స్వర్ణకార సంఘం వర్కర్స్ యూనియన్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ మెదక్ శ్రీనివాస చారి మరియు దైవజ్ఞ శ్రీనివాసమూర్తి గారి సమక్షంలో నిర్వహించడం జరిగిందికావున జ్ఞానం సుఖం పవిత్రత శక్తి వినమ్రత శాంతి ఆహ్లాదములనే సప్త సద్గుణాలను పెంపొందించుకుని వికాస పూర్ణిమ ఆచరిద్దాం

సదాశివాపేట స్వర్ణకార సంఘం వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో మెదక్ శ్రీనివాస్ చారి సదాశివపేట పట్టణ వైస్ చైర్మన్ చింతా గొపాల్ చింతా సాయినాథ్ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్



డాకుర్ అశోక్ గౌడ్ మురళి గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్ మెదక్ శ్రీనివాస చారి గారు వారిని శాలువాతో సత్కరించారు

రాంచద్రయ్య నర్సింగ్ రావు వెగ్గళ్ళం నర్సింహ్మా చారి అంబదాస్ శ్రీకాంత్ అనిల్ బాల్రాజ్ శేఖర్ మెదక్ సందిప్ ఆంజనేయ చారి రాములు మరియు ఆలయ పర్యవేక్షిక బృందం పాల్గొన్నారు



## పీర్జాదిగూడ లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన తుంగతుర్తి రవి

- విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి
- వర్షాలు తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

**నేటి ఫోకస్ న్యూస్, పీర్జాదిగూడ:**

గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ రెండు మూడు రోజులుగా వర్షం కురవడంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీలు నీట మునగడం,కొన్ని కాలనీ లలో తీవ్ర విద్యుత్ సమస్యలు,డ్రైనేజీలు పొంగడం, గమనించామని ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశామని, వర్షాలు తగ్గేవరకు ప్రజలు కూడా అవసరమైతేనే బయటకు రావాలని, చిన్నపిల్లలు వృద్ధులను బయటికి పంపకూడదని,ముఖ్యంగా ప్రజలు ట్రాన్స్ఫార్మర్లు,మ్యాన్ హోల్స్ ఉన్న దగ్గర జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దీని ద్వారా దోమలను అరికట్టి డెంగ్యూ,మలేరియా రాకుండా చేయవచ్చని తుంగతుర్తి రవి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా తుంగతుర్తి రవి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాసారం నగేష్,పలు కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించాలి

- మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే మెగారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులను వైద్యులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణ వైద్య సేవలు అందజేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఆదివారం నర్సింగాయపల్లి దగ్గర ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బాలింతలు, చిన్నారులు, గర్భవతులకు అందించే వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా వైద్యులు షిఫ్టుల వారీగా విధుల్లో చేరి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులను రెఫర్ చేయకుండా ఇక్కడే మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని మందుల కొరత ఇతర మౌలిక వసతుల కోసం ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తేవాలని వైద్యులను కోరారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, ఎల్ఐసి కృష్ణ, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, శరవంద, బొంబాయి మన్నెంకొండ పాల్గొన్నారు.









# ఘనంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

- ఏడుగుళ్ళ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: మల్లారెడ్డి
- అమ్మవారికి మొక్కులతో పాటు పట్టు వస్త్రాలు అందించిన నేతలు
- ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- ప్రజలందరిని చల్లగా చూడాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 21:**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలతో పాటు, బోయిన్ పల్లి ఏడు గుళ్ళ అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్, బోర్డు ఉపాధ్యక్షులు రామకృష్ణ, 159వ డివిజన్ కార్పొరేటర్ కొంతం నరేష్ దీపిక, తదితరులు హాజరై ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. అనంతరం అర్చకులు వేదమంత్రాలతో ముఖ్య అతిథులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేశారు. బోయిన్ పల్లిలోని ఏడుగుళ్ళ అమ్మవారి బోనాల అనంతరం అలారం బండి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లా రెడ్డి. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నాయకులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజ లందరినీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరారు. ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల సందర్భంగా అమ్మవారిని ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారితో కలిసి దర్శించుకున్న కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీ గణేష్. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకొని పట్టు వస్త్రాలు బంగారు బోనం సమర్పించారు. కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోట నీలిమ, 150వ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, ఆనంద్ బాబు, బద్రీనాథ్ యాదవ్, తేజ్ పాల్, నాగినేని సరిత, సదానంద గౌడ్, కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



